మార్క్సిస్టాన్ని, లెనినిజాన్ని విశ్వసిస్తున్న రెండు కమ్యూనిస్టుపార్టీలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులతో ఐక్యసంఘటనను ఏర్పాటు చేయటానికి కేరళ పార్టీ ప్రయత్నిస్తుందని కేరళ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ జె ఎ చాకో నేడిక్కడ తెలిపారు. కేరళ మధ్యంతర ఎన్నికలలో కొట్టాయం జిల్లా కలాకున్న నియోజకవర్గంనుండి శ్రీ చాకో కాసనసభకు ఎన్నికయ్యారు.

ప్రస్తుత పరిస్థితులలో ఐక్యసంఘటన, కాంగ్రెసుపార్టీలు కలసి ఏర్పాటుచేసే ప్రభుత్వానికి తమపార్టీ మద్దతు యివ్వవలసిన అవసరంలేదని అన్నారు.

కాసనసభలో తమపార్టీ దాదాపాయాలైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందని ఆయన తెలియజేశారు.

కేరళ ఎన్నికల్లో సిండికేట్ చేసినతప్పు

సంజీవరెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబరు 21

కేరళ ఎన్నికలపై సిండికేట్ నాయకులు శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీలతో బహిరంగంగా పొత్తు పెట్టుకోకపోవటమే సిండికేటు చేసిన తప్పు అని అన్నారు.

పొత్తు పెట్టుకోనే విషయమై సిండికేట్ చాల మొండిగా వ్యవహరించిందని, ప్రాథమికంగా జరిగిన ఈ తప్పును యిరువైపుల జరిగినదుగా చూడాలని అన్నారు.

ఇది మార్క్సిస్టులకు కూడా వర్తిస్తుందా అని ప్రశ్నించగా ఒక్కొక్క పార్టీ మధ్య పొత్తు ఉపయోగం వుండదని అన్నారు.

ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు రాష్ట్ర శాఖలకు ఎక్కువ అధికారాలు యివ్వాలని అన్నారు. దేశ స్థాయిలో యితర పార్టీలతో అవగాహనను రావటాన్ని శ్రీ సంజీవ రెడ్డి వ్యతిరేకించారు.

గుంటూరు లేబర్ కోరుతూ నివేదన

హైదరాబాదు, సెప్టెంబరు 21

విజయవాడ మున్సిపాలిటీ పేరెత్తి మెంబరుకు-ఉద్యోగి శ్రీ ఎం. ప్రకాశరావుమధ్య గల వార్షికాదాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరు లేబరుకోర్టుకు అర్జీ డిక్లేషన్‌కు నివేదించింది.

దేశీయ వైద్య విధానాలకు గుర్తింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

వైద్యవిద్యనంబంధించి ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని సవరించి దేశీయ వైద్యవిధానానికి గుర్తింపు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

1949 లో కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రకారం జాతీయ వైద్యసర్వీసుల అభివృద్ధికి ఆధునిక ఇంగ్లీషు వైద్యమే యివ్వడం ప్రాతిపదికగా వుంది.

అలోపతితో బాటు, ఆయుర్వేదం, యూనాని, హోమియోపతి మున్నగు దేశీయ వైద్య విధానాలను గుర్తించాలన్న నిర్ణయంతో దేశీయ వైద్యం చేసే రజిష్టర్డ్ డాక్టర్లు సర్టిఫికెట్లను ప్రభుత్వం గుర్తిస్తుంది.

దేశీయ వైద్య విధానాల ప్రచారం ప్రభుత్వం ఆమోదించిన డాక్టర్ల వద్ద చికిత్సపొందిన ప్రభుత్వ ఉద్యోగులు ఎలు మెడికల్ బిల్లులను ప్రభుత్వంనుంచి రాబట్టు వచ్చు.

ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయబడింది.

చతుర్థ ప్రణాళికా కాలంలో దేశీయ వైద్య విధానాలను ఉపయోగించడానికి ఎలిమెంటరీ రూపాయలు కేటాయించినట్లు ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలియజేసింది.

శ్రీ డాంగే పిర్యాదు

బెంచ్‌కు నివేదన

సుప్రీంకోర్టు స్పెషల్ బెంచ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి. ఆర్. పి. సి.) లోని 107, 117, 144 సెక్షన్లు, మొదటి ప్రకరణ 8 వ షెడ్యూల్ రాజ్యాంగ ప్రకారం చెల్లనివని వాదనలు చేస్తూ భారత కమ్యూనిస్టుపార్టి అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి.) సుప్రీంకోర్టు రాజ్యాంగ బెంచ్ విచారించాల్సి ఉందని, ఈ పిర్యాదులపై సకారణయుతమైన తీర్పు ఆ తరువాత యివ్వబడుతుందని సుప్రీంకోర్టు 7 గురు న్యాయమూర్తులతో కూడిన స్పెషల్ బెంచ్ పేర్కొన్నది.

అయితే సి. ఆర్. పి. సి 107, 117 144 సెక్షన్లు రాజ్యాంగ రీత్యా చెల్లుబడి అవుతాయని స్పెషల్ బెంచ్ తీర్పు చెప్పింది ఈ సెక్షన్ల క్రింద చార్జర్ కి క్రింద ఏ పౌరుడి పైనైనా ధర్మరక్షణ కొరకు నెందుకు అధికారమిస్తూ మేజిస్ట్రేటు ఉత్తర్వు చేయవచ్చు. శ్రీయుతులు డాంగే మధులిమాయేలు గత నెలలో ఢిల్లీ అల్లరి సందర్భంగా ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే, బయటకు తిరగడానికి, శాంతియుతంగా సమావేశాలు జరపడానికి మేజిస్ట్రేట్ ఉత్తర్వు అడ్డంకం కల్గించడం ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం తమ ప్రాథమిక హక్కులను భంగం కల్గించినదని సుప్రీంకోర్టుకు వారు ఒక పిటిషనులో పేర్కొన్నారు.

ఈ సెక్షన్లు సక్రమమైనవేనని రాజ్యాంగం లోని క్లాజుల ప్రకారం కూడా ఇవి న్యాయమైనవేనని 'బట్' ఈ సెక్షన్లు రాజ్యాంగం ప్రకారం చెల్లుబడి అవుతాయని సుప్రీంకోర్టు ఉత్తర్వు పేర్కొన్నది

కుటుంబనియంత్రణ పక్షోత్సవం

మచిలీపట్నంలో

మచిలీపట్నం, సెప్టెంబరు 19

మచిలీపట్నం లో కుటుంబనియంత్రణ పక్షోత్సవాల కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టరు శ్రీ పి. వి. రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ యస్. వి. గోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో కుటుంబ నియంత్రణ ఆవశ్యకతపై శ్రీ ఎస్. శ్రీ ధరన్, డా॥ డి. సుబ్బారావు, శ్రీ అడ్డేల్ల లక్ష్మణస్వామి మాట్లాడారు.

జిల్లాలో కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని శ్రీ సి. జి శంకరరావు వివరించారు.

అడ్మినిస్ట్రేటివ్ జనీసు శ్రీ పి. వి. స్వామి వందన సమర్పణ చేశారు.

కాళహస్తి టౌన్ బ్యాంకు ఎన్నికల్లో విచిత్ర పరిస్థితి

కాళహస్తి, సెప్టెంబరు 21

శ్రీ కాళహస్తి టౌన్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలు ఈ నెల 27 న జరుగవలసివుంది. అయితే దాఖలు చేసిన 14 నామినేషన్లలో 10 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు

మొత్తం స్థానాలు 9 కాగా మిగతా స్థానాలకు ఎన్నికలు ప్రకటించ బడవచ్చును. లేక పున్న డైరెక్టర్లలోనుండి వితరాలం అధికారులు పాడిగిందవచ్చును.

తాడేపల్లిగూడెం తాలూకా టీచర్స్ గిల్డు ఎన్నిక

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 19

ఎన్నిక గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా టీచర్సుగిల్డు సర్వసభ్య సమావేశం యీనెల 13వ తేదీ స్థానికపరిషత్ హైస్కూలులో జరిగింది. శ్రీ గరిమెళ్ళ అచ్యుతరావు అధ్యక్షత వహించారు. తాలూకాలోని వివిధ హైస్కూళ్ళనుండి 208మంది ఉపాధ్యాయులు వచ్చారు.

శ్రీయుతులు గరిమెళ్ళ అచ్యుతరావూరావు అధ్యక్షులుగా, టి. టి. వి. ఎస్. ఆనంతాచారి కార్యదర్శిగా, ఎ. వెంకటరత్నం కార్యదర్శిగా, ఎం. అప్పారావు సహాయ కార్యదర్శిగా 1970-71 సంవత్సరానికి ఎన్నిక అయ్యారు.

పెదవడ్లపూడి బ్యాంకు ఉద్యోగుల సమ్మె

పెదవడ్లపూడి, సెప్టెంబరు 21

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉద్యోగుల యూనియన్ మీటింగు నందుకుని గుంటూరు జిల్లా పెదవడ్లపూడి బ్రాంచి ఉద్యోగులు ఈ నెల 17 న విజయవాడలోజరుగుతున్న ఉద్యమాన్ని, 18 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటలవరకు సమ్మెను జయప్రదంగా నిర్వహించారు.

సాంస్కృతిక కార్యక్రమాల అభివృద్ధికి వెన్నుపోటు

ఒంగోలు మున్సిపాలిటీ చర్యకు జిల్లా యువజన సంఘం ఖండన

ఒంగోలు, సెప్టెంబరు 22

ఒంగోలులో నాటక రంగస్థలం నిర్మాణానికి మంజూరైన 50 వేల రూపాలయలు షాపింగ్ సెంటర్ నిర్మాణానికి వెచ్చించాలని చేసిననిర్ణయాన్ని నిరసిస్తూ మున్సిపల్ కౌన్సిల్ ఆ ధనాన్ని మరొక కార్యక్రమానికి మళ్ళించకుండా వెంటనే ఒంగోలులో నాటక రంగస్థలం నిర్మించాలని జిల్లా యువజన సంఘ కార్యవర్గం కోరింది.

ఇటీవల జరిగిన జిల్లా యువజన సంఘ సమావేశంపై తీర్మానాన్ని ఆమోదించింది ఆ తీర్మానంలో యింకా యిలా వుంది:

ప్రతి పట్టణానికి ఒక రంగస్థలం వుండాలని ఆశయాన్ని అంగీకరిస్తున్నాము. కానీ ఒంగోలు జిల్లాకేంద్రమైనా యింతవరకు అలాంటి రంగస్థలం లేదు ఒంగోలు చుట్టు ప్రక్కల వున్న చిన్న చిన్న పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ రంగస్థలాలు వున్నాయి.

నాడూరి సంవత్సరాల క్రితం ఒంగోలులో విశ్వకళాకారులంతా దాదాపు వందమంది సమావేశమై పట్టణంలో రంగస్థలం కావాలని తీర్మానించారు. మున్సిపల్ కౌన్సిలు ద్వారా బైమ్సనకు అవసరాన్ని వివరించారు.

జిల్లాకేంద్రమైన తర్వాతనైనా అట్టి పని కాలం కలగుతుందని ఆశించబడింది. కాని అదీ జరుగలేదు. అయితే ఒంగోలు నాటక రంగస్థలం నిర్మించటకు మున్సిపల్ వార్డు వారు 50 వేల రూపాయలు అన్నవి ప్రభుత్వంవారు అడిగారట. ప్రభుత్వం ఆ పైకం మంజూరు చేసింది

అయితే వ్యాపార దృష్టికన్న - కళా దృష్టి లేని మున్సిపాలిటీ ఆ 50 వేల రూపాయలు ఒక షాపింగ్ సెంటర్ నిర్మించుటకు వెచ్చించాలని తీర్మానించారు. ఇది చాలా శోచనీయం. రంగస్థల నిర్మాణానికి అనుకూలంగా ఒక్క మున్సిపల్ కౌన్సిలర్ కూడా లేకపోవడం దారుణం. కాని ఇప్పటికైనా మున్సిపాల్టీ వారు ఈ పని నాన్ని విడనాడి రంగస్థల నిర్మాణానికి పూనుకోవాలని కోరుతున్నాం.

గుంటూరు జిల్లాలో సైకిళ్ళపై ప్రచారం

గుంటూరు, సెప్టెంబరు 21

పెదకాకాని, వెలిగళ్ళ గ్రామాలనుండి, 50 సైకిళ్ళపై కమ్యూనిస్టులు కార్యకర్తలు బహిరంగ సభకు అవసరమగు ఏర్పాటు చేసి, పనిచేస్తూ, కొప్పురావూరు, కంతేరు, కాజ, నంబూరు వల్లేరు మీదుగా ప్రచారం చేశారు.

అన్ని రకాల బంజరుభూమి ఎట్టాలివ్వాలి, అడవులు లేని ఫారెస్టులను డీఫారెస్టు చేసి, వ్యవసాయ కార్మికులకు, పేదరైతులకు ఇవ్వాలి గుజరాలపాలెం, పెదకొండపాడు ఫారెస్టును వెంటనే డీఫారెస్టు చేయాలి. పేదలకు మంజూరు చేసిన ఇళ్ళస్థలాలు ఎట్టాలివ్వాలని నినాదాలిస్తూ ప్రచారం చేశారు.

ఈ దళానికి గుంటూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ తొన్నంగి శివారెడ్డి, సమితిసభ్యులు శ్రీయుతులు మూర్తి శేషగిరిరావు, మడా నాగభూషణం ఐతులం జయరావు, బండ్లమూడి వేమయ్య, (పెక్టస్టయిర్ యూనియన్ ఉపాధ్యక్షులు) నాయకత్వం వహించారు.

వెలిగండ్లలో కమ్యూనిస్టుపార్టి ఆఫీసు వద్ద ఎర్రజెండాను ప్రతిష్టించారు. 18 వ తేదీన వెలుగళ్ళమూడి చింతపల్లిపాడు కార్యకర్తలు 25 మంది సైకిళ్ళపై ప్రత్తిపాడు కొండ్రుపాడు, ఎనమదల, పోడపాడు, మీద లగు 15 గ్రామాల్లో భూపోరాట ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు.

(వి. వి.)

7 వరోజు నిరాహారదీక్ష

భూపోరాటం సందర్భంగా

విజయవాడ, సెప్టెంబరు 21

ఇళ్ళస్థలాలకు ఎట్టాలివ్వాలిచిగా డిమాండ్ చేస్తూ విజయవాడ ఎట్టణ కమ్యూనిస్టుసమితి అధ్వర్యాన తాలూకా కార్యాలయం ముందు ఆమరణ నిరాహారదీక్ష చేపడుతున్న దళాలవారి నిరాహారదీక్ష నేడుకూడా కొనసాగుతున్నది.

నేడు ఆజిత్‌సింగ్‌నగర్ నుండి వారి కార్యకర్తలు ఊరేగింపుగా బయలేరి "ఇళ్లు" నిర్మించుకోనేందుకు స్థలాలివ్వాలి, ఇళ్ళస్థలాలు ఎట్టాలివ్వాలి" "భూ పోరాటం వర్ధిల్లాలి" అని నినాదాలుచేస్తూ తాలూకా కార్యాలయానికి చేరుకున్నారు. నేడు నిరాహార వ్రతం దళానికి శ్రీ రాయల కొండయ్య నాయకత్వం వహించారు. శ్రీయుతులు నాంచారయ్య, వి. శోభనాద్రి, షేక్ మస్తాన్, అజీజ్ హుసేన్ షేక్ జహీరుగేరలు ఈ దళంలో వున్నారు. ఎత్తుగూడెం దళాలలో హనుమాన్ పేటకు చెందిన కార్యకర్తలు కూడా ఉన్నారు. 12 మంది మహిళలతోసహా 50 మందికి పైగా అరెస్టయారు. ఈ దళాలకు శ్రీయుతులు కూనపుల సుబ్బారావు, అమ్మన గురువులు, షేక్ నాగూర్, అనంతప్రసాద్ శ్రీమతిమల్లులు సీతమ్మలు నాయకత్వం వహించారు. మొన్న 48 గంటల నిరాహారదీక్ష ప్రారంభించిన కార్మికవర్గం దళం నేడు 11 గంటలకు నిరశన విరమించింది.

ఆర్.టి.సి. కార్మికుల ప్రదర్శనలు

— హైద్రాబాదులో

హైదరాబాద్, సెప్టెంబరు 21

ఏ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ రూపొందించిన దళం వారి ఆందోళన కార్యక్రమాన్ని కొనసాగిస్తూ 200 కు పైగా కార్మికులు ఈనెల 18 వ తేదీన కార్పొరేషన్ చైర్మన్ కార్యాలయంముందు ధర్నా జరిపారు.

వేతన స్వరూపాన్ని సవరించాలని, ఆర్. టి. సి కార్మికులకు తాత్కాలిక సహాయం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఎట్టి జాప్యంలేకుండా తమ కోర్కెలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

అంతకుముందు కార్మికులు పురవీధులగుండా ప్రదర్శన జరిపారు. ప్రదర్శనకు నుద్దేశించి యూనియన్ అధ్యక్షులు శ్రీ రాజ్ బహదూర్‌గౌడ్, ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ నగరశాఖ అధ్యక్షులు శ్రీరాములు ప్రసంగించారు.

సెంట్రల్ వర్క్స్ షాపు కమిటీ కన్వీనర్ శ్రీ హరిహరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ గౌడ్ ప్రసంగిస్తూ కార్మికుల న్యాయమయిన కోర్కెలను ఆమోదించాలని కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేశారు. విధులకు సేవనే నాశతో ఈ సమస్యను పరిష్కరించేందుకు తీవ్ర ప్రయత్నాలు అవి వాడ్డం చేయవద్దని ఆయన కోరారు.

రోడ్డు రవాణా డ్రైవరకండక్టర్ల రాష్ట్ర మంత్రులు విస్తరించే అవకాశాలను ఆయన వివరించారు. ప్రస్తుతం జాతీయం చేసిన రూట్లలో బస్సులసంఖ్య పెంచడంపలన నాటికి పెంచుకున్న ప్రజల అవసరాలు తీర్చవచ్చునన్నారు. దీనికి ప్రజలనుండి నిధులు సేకరించవచ్చనీ, వారికి గ్యారంటీ యివ్వడానికి రాష్ట్రప్రభుత్వంసిద్ధంగా వుందనీ ఆయన వివరించారు.

పై విధంగా చేసినందువలన ఉద్యోగులకు తగిన వేతనాలిచ్చే డబ్బు సమకూరడమే గాక, ప్రజల అవసరాలు తీర్చవచ్చునని, బస్సు సర్వీసుల పరిస్థితి ఎంతో మెరుగు పరచవచ్చని ఆయన అన్నారు.

నర్సాపురం డిపోలో ఆర్.టి.సి. కార్మికుల కోర్కెల దినం

నర్సాపురం, సెప్టెంబరు 22

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఆర్. టి. సి. డిపో కార్మికులు ఈ నెల 16 వ తేదీ కోర్కెల దినం పాటించారు.

నర్సాపురం డిపో మేనేజరు శ్రీ ఎ. వెంకటేశ్వర్లువద్దకు కార్మికులు ఊరేగింపుగా వెళ్ళి కోర్కెల మెమోరాండాన్ని సమర్పించారు.

జాత్యాలిక భృతి రు. 35 వెంటనే పెంచాలి, పెండింగులో వున్న కోర్కెలు అమలు జరపాలని మెమోరాండంలో కోరారు.

కార్మికులు అందజేసిన మెమోరాండం జనరల్ మేనేజరుకు పంపుతానని కార్మికులకు తాను చేయగలిగిన అంతాలు అమలు జరుపుతానని చెప్పారు.

టి.టి.డి. ధర్మకర్తల సంఘ దుర్వ్యయంపై ప్రభుత్వ ఆక్షేప

ధర్మకర్తలసంఘ విమర్శ

తిరుపతి, సెప్టెంబరు 22

ఈ నెల 16 వ తేదీ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘ సమావేశం హైదరాబాదులో జరుగుతున్నది. ఆ తరువాత మొత్తం కమిటీ సభ్యులు విమానంపై ఢిల్లీకి వెళ్ళి అక్కడ శ్రీ వెంకటేశ్వర కళాశాల నిధికి దేనిని ఆనంతరం ఋషికేశ్ వెళ్ళుటకు కార్యక్రమం సిద్ధపర్చబడింది. ఆ మేరకు సభ్యులకు తెలియచేయబడింది. అయితే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదు.

మద్రాసులో సమావేశం జరుపాల్సిన అవసరంగాని, అందరూ ఢిల్లీకి వెళ్ళవలసిన అవసరంగాని లేదని ప్రభుత్వం - ధర్మకర్తల సంఘానికి తెలిపింది. తిరుమల కొండపైననే సమావేశం జరుపుకోవలసినదిగా అధికారులు సంతోషం ద్వారా అందరి సభ్యులకు తెలియజేసింది. ప్రభుత్వం ఆదేశం మేరకు సమావేశం ఇటీవల తిరుమలలోనే జరిగింది.

సమావేశానికి శ్రీ జె. రంగారావు అధ్యక్షత వహించారు. తమ కార్యకలాపాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవడంపట్ల ధర్మకర్తలసంఘం తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ తీర్మానించింది. ఇకమీదట ఇటువంటి ఆజ్ఞలు జారీ చేయవద్దని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఢిల్లీ ప్రయాణం ఏ పరిస్థితులలో ఏర్పాటు చేయబడిందో ప్రభుత్వానికి వివరించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అధికారిని ధర్మకర్తల సంఘం కోరింది.

కళ్యాణి విద్యాలయం స్కీముకు రు. 37 లక్షలు ఎంచే పరిస్థితి ప్రస్తుతం దేవస్థానం నకు లేదని బోర్డు మరో తీర్మానంలో తెలిపింది

హర్నీకి కొండపైన దేవస్థానం నిర్వహించే ఎలిక్ స్కూలు 1971-72 నుండి తిరుమలకొండకు తరలించి గురుకుల పద్ధతిలో ఆ స్కూలును నిర్వహించుటకు మరో తీర్మానంలో నిర్ణయించింది.

వెంటనే ఢిల్లీలో ఒకసమాచార కేంద్రాన్ని ప్రారంభించుటకు నిర్ణయించారు. అందుకు కావలసిన భవనానికి రాష్ట్ర ప్రభుత్వం ఒకటి గృహం ప్రక్కన స్థలం కేటాయించవలసినదిగా ధర్మకర్తల సంఘం కోరింది.

డాక్టర్ ఎం. సి. మోడి ఉచిత వైద్య చికిత్స కేంద్రం తిరుపతిలో 14 వ దపా నిర్వహించుటకు కావలసిన విధిని మంజూరు చేస్తూ మరో తీర్మానం చేసింది. శిల్ప శాస్త్ర పాఠశాలను, శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాలలో ఒక భాగంగా కలిపివేయుటకు ధర్మకర్తల సంఘం నిర్ణయించింది.

పాదిలిలో ట్యూబెక్టమీ క్యాంపు

పొదిలి, సెప్టెంబరు 22

ఒంగోలుజిల్లా పొదిలి సమితిలో క్రైస్తవ ఆరోగ్య కేంద్రంలో ట్యూబెక్టమీ ఆపరేషన్లు ఉల్లాసవాతావరణంలో జరుగుతున్నాయి.

1968 లో 102 ఆపరేషన్లు చేయగా 1969 లో 1004 ఆపరేషన్లు చేయబడినవి. ఈ సంవత్సరం ఆగస్టు నెలలో 1970 ఆపరేషన్లు జరిపారు. ఇప్పటి వరకు 897 ట్యూబెక్టమీ చేయబడినవి.

ఈ సంవత్సరం ఈనెల 18 వ తేదీన క్రైస్తవ ఆరోగ్య కేంద్రంలో సమితి అధ్యక్షులు శ్రీ నాదిశెట్టి కొండారెడ్డి ఉపన్యాసంతో బహిరంగసభ జరిగింది. సమితి వి. డి. ఓ. శ్రీ కొమ్మూరి మాట్లాడుతూ దేశంలో వివరీతంగా పెరుగుతున్న జనాభాను అరికట్టాలని అన్నారు. లేకుంటే ఆహార సమస్య పరిష్కారంకావటి చెప్పారు.

పొదిలి ప్రగతి మహిళా మండలివారిచే ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేయించుకొన్నవారి పిల్లలకు ఉచితంగా బార్లిక్స్ యివ్వబడుతున్నది.

పెనుగుపాడులో పాఠశాలకు ప్రారంభోత్సవం

కళ్యాణదుర్గం సెప్టెంబరు 22

అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం తాలూకా కందుకూరు సమితి ఏరియాలో విముక్తి లేదు మజా పెనుగుపాడులో ఈనెల 11 వ తేదీ ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం జరిగింది

ఈ సందర్భంలో జరిగిన సభకు కంబదూరు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ జి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఏ. మల్లనగౌడ్ పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు. విద్యయొక్క అవశ్యకత గురించి, పిల్లలను విద్యావంతులు చేయడంలో తల్లిదండ్రుల బాధ్యత గురించి సమితి వి. డి. ఓ, కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. శర్మ. తిమ్మాపురం సర్పంచ్ శ్రీ అమ్మయిరెడ్డి ప్రసంగించారు.

రాజమండ్రి సబ్ డివిజన్ టెలిగ్రాఫ్ అధికారిపై చర్యకు డిమాండ్

కాకినాడ, సెప్టెంబరు 22

ఆలిండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ 3 వ తరగతి, 4 వ తరగతి, సివిలర్ యూనియన్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్, 3 వ, 4 వ తరగతి ఉద్యోగుల జనరల్‌బాడీ సమావేశం ఈనెల 18 న కాకినాడలో జరిగింది.

ప్రయుతులు రెడ్డాబారి, ఎం. జనార్దనరావులు కాకినాడ సబ్ డివిజనల్ అధికారిపై రాజమండ్రి డివిజనల్ ఇంజనీరు జరిపిన వివరణను వివరించారు.

ఎగసాదింపు వైఖరితో స్థానిక అధికారుల రోజువారీ పనులలో జోక్యం చేసుకుంటున్న కాకినాడ టెలిగ్రాఫ్ సబ్ డివిజనల్ అధికారి శ్రీ సమస్యిపయ్యపై నివేదన యూనియన్‌వారు కోర్కెమేరకు ఈ నెల 15 నుండి 18 వరకు నిన్నటి నుండి రాజమండ్రి డివిజనల్ ఇంజనీరు వివరణ జరిగింది.

శ్రీ సమస్యిపయ్యపై ఈనెల 25 లోగా చర్యకు గైకొనాలిందిగా డిమాండ్ చేస్తూ లేనిచో ప్రేదయూనియన్ కార్యక్రమం చేపట్టనలని తన్నుందని తెలియజేస్తూ తీర్మానించారు. అందుకై శ్రీ వి వి. రమణమూర్తి కన్వీనరుగా సమన్వయకమిటీ ఒకటి ఏర్పాటుయింది.

మహాజర్లు, అర్జీల దశ దాటిపోయింది

— శ్రీ పూల సుబ్బయ్య ఉద్ఘాటన

రాజర్ల, సెప్టెంబరు 22

భూ సమస్యపై మహాజర్ల, అర్జీల దశ దాటిపోయిందనీ, ఇక భూ ఆక్రమణ పోరాట కార్యక్రమం లో ప్రవేశించట మొక్కటే పరిష్కారమార్గమని రాజర్లలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులు శ్రీ పూల సుబ్బయ్య వివరించారు.

ఒంగోలుజిల్లా గిద్దలూరు తాలూకా రాజర్ల గ్రామంలో ఈనెల 15 వ తేదీన రాజర్ల సర్పంచ్ శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. 5,6 గ్రామాలనుండి పేదరైతులు, వ్యవసాయ కార్మికులు హాజరయ్యారు.

సుమారు 50 మందితో ఊరేగింపు జరిగింది.

సభలో తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్య మాట్లాడుతూ ఆహారకొరత పరిష్కారానికి భూ ఆక్రమణ ఒక్కటే మార్గమన్నారు.

శ్రీ పూల సుబ్బయ్య దేశ వ్యాపిత భూ పోరాటాన్ని వివరించారు

గిద్దలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టి నాయకులు శ్రీయుతులు బత్తిన సుబ్బయ్య మాట్లాడుతూ సహకార క్షేత్రాలయినంలో ఫారెస్టు భూములను తమ అజమాయిషీకింద వుంచుకునేందుకు భూస్వాములు యత్నాలు చేస్తున్నారని, వాటిని ప్రతిఘటించేందుకు పేదలు పోరాటానికి సిద్ధమవ్వాలని, విరుచేసలకు కమ్యూనిస్టుపార్టీ అండగా నిలుస్తుందని అన్నారు.

తర్వాత శ్రీ బెల్లంకొండ రంగనాయకులు కూడా మాట్లాడారు.

బాపట్లలో

బాపట్ల, సెప్టెంబరు 22

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా కమ్యూనిస్టుపార్టి పద్యాల జనరల్‌బాడీ సమావేశం ఈ నెల 17వ బాపట్లలో జరిగింది. శ్రీ ముదిలోయిన వీరారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కమ్యూనిస్టుపార్టి నాయకులు శ్రీ గంగాధరరావు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కృపానందం పాల్గొని రిపోర్టు యిచ్చారు.

భూ ఆక్రమణ పోరాటంతోపాటు ఈనెల 25 న తాలూకా ఆఫీసుముందు పికెటింగ్ జరుపాలని కార్యక్రమం తీసుకున్నారు.

నర్సాపురంలో 25న పికెటింగ్

నర్సాపురం సెప్టెంబరు 22

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలో ఈ నెల 25న తాలూకా ఆఫ

విశాలాంధ్ర

1970 సెప్టెంబరు

గుంటూరు రిక్షా కార్మిక సమ్మె

ఒకరోజు కాదు, రెండు రోజులు కాదు, నేటికి 12 రోజులుగా గుంటూరు రిక్షాకార్మికులు సమ్మె చేస్తున్నారు. ఏకపక్షంగా రిక్షా యజమానులు బండ్ల అద్దెలు పెంచటం వివాదానికి మూలం.

రెక్కాడితేకాని డొక్కాడని రిక్షా కార్మికవర్గం రెండువారాలుగా బండ్లు మూలబడితే పడే బాధ, అనుభవించే యిక్కట్లు ఏమిటో తేలిగ్గా అర్థం చేసుకోవచ్చు. అయినా సమ్మె కొనసాగిస్తున్నారంటే యజమానులు అడిగినంత యిప్పలేకనే

ఇదివరకు కుదిరిన ఒప్పందం ప్రకారం రిక్షాబండి అద్దె రు. 2.40 పైసలు అద్దెకు అమాంతం రు 2.80 పైసలకు పెంచివేశారు. గతంలో కుదిరిన ఒప్పందానికి విరుద్ధంగా యజమానులు ప్రవర్తించినప్పుడు వారాపనికి పాల్పడకుండా నివారించటం ప్రభుత్వధర్మం. అలా చేయకపోగా పెంచిన అద్దెలు కట్టమనే ధోరణిని బాధ్యులయిన ప్రభుత్వ అధికారులు వ్యక్తంచేయటం ఆశ్చర్యకరం.

రాజీప్రతిపాదనగా రు. 2.60 పైసలు యివ్వటానికి అంగీకరించాలని ఆర్. డి. ఓ. చేసిన సూచనపట్ల రిక్షాకార్మిక యూనియన్ సుముఖత కనపర్చింది. కాని అదే రాజీప్రతిపాదనను యజమానులచే ఆర్. డి. ఓ ఒప్పించలేక విఫలులయినారు. పైగా అద్దె యింకా పెంచే మరో రాజీప్రతిపాదనను ముందుకుతెచ్చారు. వివాదపరిష్కారంపట్ల శ్రద్ధవుండే అధికారులు ప్రదర్శించాల్సిన వైఖరి ఇదికాదు.

తాము నబబు అనుకున్న రాజీప్రతిపాదనకు కార్మికులు అంగీకరించితే, అందుకు అంగీకరించని యజమానుల బండ్ల లైసెన్సులు రద్దుచేసే పాటిదమ్ము ప్రభుత్వాధికార్లకు లేకపోతే ఎలా?

చేతిలో డబ్బుఉన్న కొందరు రిక్షాలుకొని, వాటికి పోలీసు అధికార్ల ప్రాపకంతో లైసెన్సులు సంపాదించి అద్దెలకు ఇవ్వటం ద్వారా ధనార్జనకు పాల్పడటం అన్ని పట్టణాలలోజరుగుతున్నది. లైసెన్సు పొందిన రిక్షా ఒక్కొక్కటి వెయ్యిరూపాయలు పెరిగి యజమానులు లాభంపొందుతున్నారు. ఈ పద్ధతిని అంతం చేయకపోతే తరచు యిలాంటి వివాదాలు రావటం మానవు.

బండ్లులాగే కార్మికులకే లైసెన్సులు మంజూరు చేయటం ఇందుకు ప్రథమ చర్య. బండ్లు లాగగల్గిన కార్మికులకు సహకార ప్రాతిపదికపై రుణాలు మంజూరుచేసి, స్వంత బండ్లు కొనుక్కోవడానికి తోడ్పడాలి.

ఇలా చేయనందున కొంతమంది 50, 100 రిక్షాలకు లైసెన్సులు సంపాదించి శ్రమజీవుల్ని దోపిడీచేయటం ద్వారా వేలకు వేలు ఆర్జించటానికి వీలు కలుగుతున్నది.

సామాన్యుని వాహనమైనరిక్షాలు మూలబడటంతో పౌరులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ తీవ్రతను గుర్తించి, వ్యవహరించటం ప్రభుత్వ అధికారులబాధ్యత. యజమానులు మరీమొండిగా వ్యవహరిస్తే వారి లైసెన్సులను రద్దుచేసి డ్రైవర్లకే రిక్షా లైసెన్సులిచ్చే విషయం యిప్పుడైనా ప్రభుత్వం ఆలోచించటం అవసరం.

కార్మికయూనియన్ వ్యతిరేక చర్యలు

గంగూరు స్పిన్నింగు మిల్లు యాజమాన్యానికి యూనియన్‌చే నిరసనగా మెమోరాండం

విజయవాడ, సెప్టెంబరు 22

విజయవాడ సమీపాన గల గంగూరులోని విజయ స్పిన్నింగు మిల్లు యాజమాన్యం కార్మికులపై కిడబుచ్చి అవలంబిస్తున్న యూనియన్ వ్యతిరేక చర్యలను నిరసిస్తూ మిల్లు ఎంప్లాయీస్ యూనియన్ మేనేజిమెంటుకు ఒక మెమోరాండాన్ని సమర్పించింది.

గత కొన్ని రోజులుగా యూనియన్ ఎడల యూనియన్ కార్యకర్తల ఎడల కక్షబట్టి వ్యవహరించడం జరుగుతున్నదని ఆ మెమోరాండంలో తెలిపారు. యూనియన్ ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధంగా నడవటి నప్పటి నుంచి ద్వేషంతో పగ సాధించే చర్యలు ప్రారంభమైనట్లు కూడా తెలిపారు.

అంతే గాక యూనియన్ రికార్డు మొత్తం తమకు అప్పజెప్పమని లేవనెత్తిన చాలా కష్ట నష్టాలకు గురి కాగలరని మిల్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మోహనరావు గత నెల మొదటివారంలో ఒత్తిడి చేశారు. సెప్టెంబరు 6 వ తేదీన యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరుగుతూండే మిల్లు స్పిన్నింగు మాస్టరు, పర్సనల్ ఆఫీసర్ మరి కొంత మంది స్టాఫు మెంబర్లు సమ్మెకు సహకరించకోటి కార్మికులపై వత్తిడి తెచ్చి, సమావేశానికి హాజరు కావద్దని అలా హాజరైతే వని పోతుందని భయపెట్టడం జరిగింది.

తమకు అనుకూలంగా వుండే యూనియన్‌లో చేరితే, యాంక్రిమెంటు ఇస్తామని ప్రలోభపెట్టారు. యూనియన్ కార్యకలాపాల్లో జోక్యం కలిగించుకుంటున్నారు.

అందులో భాగంగానే శ్రీ వై ప్రభుదాసును కాట్టినారసి యూనియన్ వైస్‌ప్రెసిడెంటు శ్రీ రామోదయ్య, కార్యవర్గసభ్యుడు శ్రీ కృష్ణార్జునరావు, శ్రీ యాదగిరిగార్లపై అక్రమంగా ఆరోపించి అన్యాయంగా సస్పెన్షన్ చేశారు.

అసత్య శ్రీ ప్రభుదాస్ రిపోర్టు చేయకున్నా యీ దర్యాప్తు సాగుతున్నారు. ఈ విధంగా బెదిరించి యూనియన్‌ను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించుట తీవ్రంగా నిరసిస్తున్నాం. ఈ పద్ధతి కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌కు వ్యతిరేకం.

ఈ మధ్య ఇండస్ట్రియల్ రిలేషన్స్ కమిటీ విజయవాడ వచ్చినప్పుడు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శెలవు అడిగితే మంజూరుచేయలేదు. పైగా యూనియన్ పేరు చెడితే శెలవు యివ్వని పనిస్తే ఎగ్జిస్టవుతుంది. స్పిన్నింగ్ మాస్టారు యూనియన్‌ను అణచివేస్తున్నారు.

ఇందుకు పూర్తి బాధ్యత యాజమాన్యాన్ని వహించాల్సి వుంటుందని యూనియన్ ఆ మెమోరాండంలో పేర్కొన్నది.

ఈ మెమోరాండం ప్రతిని లేబర్ అధికారులకు కూడా సంపజేయడమైంది.

కాకినాడలో కవిసన్మానం

కాకినాడ, సెప్టెంబరు 22

ముత్తేశ్వరోపాధ్యాయ రచయిత, పురాణోన్నత పారగాల రిటైర్డు ఉపాధ్యాయుడు శ్రీ కొమ్ము సత్యనారాయణశర్మకు స్థానిక దివ్యజ్ఞాన సమాజం గౌరవార్థం లాడ్జిలో కవి సన్మానం చేసింది. దివ్యజ్ఞాన సమాజం, పద్మా సమితివారి సమిష్టి ఆధ్వర్యాన ఈ సన్మానసభ జరిగింది.

ఈ సన్మాన సభకు శ్రీ సూరాబత్తుల బ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా సన్మానితునికి రు 201 నగదు, నూతనవస్త్రాలతో సత్కరించడం జరిగింది.

భూ పోరాటంలో కార్మిక, కర్షక ఐక్యత

ఈనెల 25 న సమీకరణకై ట్రేడ్ యూనియన్లకు విజ్ఞప్తి

దేశవ్యాపితంగా జరుగుతున్న భూపోరాటం అత్యంత రాజకీయ ప్రాముఖ్యతగల విషయమనటానికి సందేహంలేదు. భూమిలేని వ్యవసాయ కార్మికులు పేద రైతులు లక్షిం ఎకరాల భూమిని ఆక్రమించారు. సాగుకోసం తెస్తున్నారు. భూస్వాములు గూండాలు దాడులను, వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వ నిర్బంధవిధానాన్ని ప్రతిఘటించి నిలబడి ఈ భూ ఆక్రమణ పోరాటాన్ని సాగిస్తున్నారు. లాఠీఛార్జీలు, తొలుదెబ్బలు, తుపాకి కాల్పులనైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారు.

మనరాష్ట్రములో ప్రభుత్వ భూములు యివ్వటికే సుమారు 70 వేల ఎకరాలు ఆక్రమణకావు. వేల ఎకరాలు సాగుచేస్తున్నారు. 5 వేలమంది అరెస్టు అయ్యారు. లాఠీఛార్జీలు, తైలు శిక్షలు లెక్కచేయకుండా పోరాడుతున్నారు. ఈ పోరాటాన్ని యింకా ముందుకు తీసుకుపోవటానికి కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘం, రైతుసంఘం, సంయుక్త కార్యాచరణసంఘం నిర్ణయించింది.

"అన్ని రకాల ఇండ్లస్థలాముల ఆక్రమణ కార్యక్రమాన్ని సాగించటం. సెప్టెంబరు 21 నుండి 24 వరకు ప్రత్యేకంగా పారెస్టు ఇండ్లస్థ భూముల ఆక్రమించటం; ఆక్రమించినబువంటి లేదా సాగు చేస్తున్నటువంటి అన్ని రకాల ఇండ్లస్థలకు ఉచితంగా పట్టాలు నాటించటానికి 25 వ తేదీన ప్రభుత్వాఫీసుల ముందు సామూహిక ఏకెటింగ్ సాగించటం ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయటానికి పిలుపు నిచ్చినది.

ఈ నెల 25 న ప్రదర్శనల్లో కార్మికవర్గం పాలొనాలి

ఈ సందర్భంలో సెప్టెంబరు 25 న రాష్ట్ర వ్యాపితంగా ఈ పోరాటాన్ని బలపరచస్తూ కార్మికవర్గం సభలు, ప్రదర్శనలు జరుపాలని దీనికై ట్రేడ్ యూనియన్లు పూనుకొని పనిచేయాలని విజ్ఞప్తిని కార్యాచరణ సంఘం చేసినది.

భూ పోరాటాన్ని కార్మికవర్గం బలపరచవలసిన ప్రాముఖ్యత ఎంతైనా వున్నదని నిర్వివాదాంశం. అన్నిప్రభుత్వరంగసంస్థలనుండి, విజయవాడ, అమ్మవారుపేటలో భూపంపకాలద్వారా ఆమలుపరచటంద్వారా దేశంలో సుమారు 41 కోట్ల ఎకరాల భూమి పంచివేయబడనున్న కోట్లకొలది పేదలకు లభిస్తుంది. ఉత్పత్తి పెరుగుతుంది. ఆహార సమస్య పరిష్కారమవుతుంది. గ్రామీణ ప్రజల జీవనప్రమాణం పెరుగుతుంది. పారిశ్రామికాభివృద్ధి విస్తరించగావటానికి సమగ్రమైన పునాది ఏర్పడుతుంది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తక్కువ అవకాశాలేర్పడుతాయి. కాని ఇది కార్మికవర్గానికి అత్యంత అవసరమైన సమస్య.

అందువల్ల అఖిలభారత భూ పోరాట, కార్యాచరణ సమితి దేశంలో మన్ను ట్రేడ్ యూనియన్లకు, కార్మికవర్గానికి ఈ భూ పోరాటాన్ని అన్ని విధాల బలపరచవలసిన విజ్ఞప్తి చేసినది. అనేక రాష్ట్రాలలో కార్మికవర్గం ఈ పోరాటాన్ని వివిధ రూపాలలో బలపరచినది

నెల్లూరులో అనేకవేల కార్మికవర్గం ఈ పోరాటాన్ని బలపరచినది. జాలై, బలంపు, ధారూరా, బాటాలా, దినాంగర్, దండీగర్, అమృతసర్ మొదలగు అనేక పట్టణాలలో పెద్ద యెత్తున ప్రదర్శనలు జరిపి భూ పోరాటాన్ని ఉత్సాహంగా బలపరచినది.

బెంగాలులో అనేకవేల పెద్ద ప్రదర్శనలు చేశారు. జాలై 1 కలకత్తాలో పెద్ద ప్రదర్శన జరిగినది మిద్నాపూరు జిల్లాలో అనేకమంది రైల్వే కార్మికులు భూ ఆక్రమణ సాగిస్తున్న వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగముపైకి అండగా పోలాలు వారితోనే వున్నాయి. ఇరువైపులవారు గాయపడ్డారు. యింకా ఇతర జిల్లాలలోను కార్మికవర్గం రంగంలోకి వచ్చినది.

మద్రాసు రాష్ట్ర ట్రేడ్ యూనియన్లు కార్యకర్తల సమావేశములో భూ పోరాటాన్ని బలపరచి

శ్రీ

గుజ్జులు ఎల్లమందారెడ్డి

కన్వీనరు,

భూపోరాట సంయుక్త కార్యాచరణ సమితి

జయప్రదం చేయటానికి కార్యక్రమాన్ని తీసుకున్నాయి. భూ పోరాటంపై ప్రయోగించిన ప్రభుత్వ నిర్బంధకాండను వ్యతిరేకిస్తూ తమిళనాడు రాష్ట్ర మహాసాధారణ సమ్మెకు కూడా పిలుపునిచ్చాయి. వైళ్ళకోసమున్న వేలాది కార్యకర్తలకు వివిధ పట్టణాలలో అన్నివిధాల సహాయము చేశారు.

హైదరాబాద్ నగరములో 21 వరకు గేటు మీటింగులు, గ్రూపు మీటింగులు జరిపి కార్మికులను భూ పోరాటాన్ని గురించి వివరించారు. హైదరాబాదు జిల్లాలో భూ పోరాట ఉద్యమం బలపరచటానికి, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలందరూ ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొని తోడ్పడ్డారు. ఈ సంప్రదాయం భూ పోరాటాలు తేలేంతో బలపర్చుతూంది.

భారతదేశంలో జరుగుతున్న ప్రజాస్వామ్యం కోసం జరిగే పోరాటంలో భూ పోరాటం కీలకమైన పాత్ర వహిస్తుంది. గ్రామ సీమలలో పూర్వతరికివికి భూస్వామ్య శక్తులను వ్యతిరేకంగా, భూ పోరాటం అత్యంత ప్రాముఖ్యత వహిస్తుంది. భారతదేశంలో పేదరికం, అనుకూల రాజకీయ పరిస్థితులు దృష్ట్యా ఈ పోరాటాన్ని జయప్రదంగా ముందుకు తీసుకు పోవడం నవ బాధ్యత కార్మికవర్గం మీద భారం వున్నది. ఈ పోరాటానికి తక్షణ రాజకీయ ప్రాముఖ్యత వున్నది.

కార్మిక, కర్షక ఐక్యత

జాతీయ ప్రజాతంత్ర సంఘటన దానికి ప్రాతినిధ్యం వహించే కార్మిక కర్షకుల మైత్రి ఆధారపడివుంటుంది. పైగా ఈ సమ్మేళనంలో కీలకపాత్ర వహించే కార్మికవర్గము తమకంటె వెనుకబడిన వర్గాలకి, పైతనం తక్కువగా వుంది. తక్కువ పోరాటఅనుభవాలుకలిగిన వ్యవసాయకార్మిక వర్గానికి, పేదరైతాంగానికి వారు సాగించే పోరాటాలకు పూర్తిసహకారం యివ్వాలి.

ఈ విషయమై కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంలో యిలా చెప్పబడింది.

"రైతులు వ్యవసాయ కార్మికులు తమ తమ ప్రదేశాలలోనూ నిర్మించుకొనేటట్లు, యీ జాతీయ పునర్నిర్మాణంలో వారి పోరాటాలు ఒక భాగంగా అభివృద్ధి చెందేటట్లు సమగ్రాల్లోని పట్టణాలలోని కార్మికవర్గం బలపరచవలాలి. కార్మిక-కర్షక మైత్రి యీ విధంగానే అవసరమౌతుంది. దీనిపోరాటాలు సమన్వయపరచటంలోనూ, మేధావుల్ని కూడా సమీకరించటంలోనూ యీ కార్మిక-కర్షక మైత్రి జాతీయ ప్రజాతంత్ర సంఘటనకు ప్రధాన చోదక శక్తిగా వుంటుంది".

కాన కార్మికవర్గం యీ పోరాటాన్ని అన్ని విధాల ముందుకు తీసుకపోవటానికి చేయవలసిన కృషి ఎంతైనావున్నది. అదనుగా కార్మికవర్గ సామర్థ్యం ఏర్పడటానికి అవకాశాలేర్పడతాయి

అందువల్ల దేశవ్యాపితంగా సాగుతున్న ఈ చరిత్రాత్మక పోరాటాన్ని గురించి. కార్మికవర్గానికి సవివరంగా తెలియజేయాలి. ఈ ఉద్యమంలో కార్మికవర్గపాత్రను వివరించాలి. ఈ పోరాటానికి వున్న ప్రాముఖ్యతను పెద్దమెత్తున ప్రచారాన్ని సాగించాలి. రాజకీయంగా యీ పోరాటానికున్న ప్రాముఖ్యత సూటిగా కార్మికవర్గంలోకి తీసుకుపోవాలి. కార్మిక పేటలలో, ఫ్యాక్టరీ గేట్లలోను, నివాసాలలో, ఇంటింటా ప్రచారం ద్వారా యీ పోరాటాన్ని కార్మికవర్గానికి తీసుకెళ్ళాలి. ఈ గొప్ప ప్రయత్నం మరింత తీవ్రంగా కొనసాగించాలి.

సెప్టెంబరు 25 న వివిధ కేంద్రాలలో కార్మికవర్గం భూ పోరాటాన్ని బలపరుస్తూ సార్వజనికమైన ప్రదర్శనలు చేయాలి. సభలు జరపాలి. పోరాటవిధి వహించాలి. ఆ విధంగా తమ సంఘీభావాన్ని వ్యక్తంచేయాలి.

ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలు గట్టిగాపూనుకొని చేయవలసిన యీ కర్తవ్యం జరుగవలసివుంది.

రైతాంగ పోరాటాలను కార్మికవర్గం బలపరచవలసిన బాధ్యతను నిర్వహిస్తూ లెనిన్ మహాశయుడు చెప్పినట్లు "దేశవ్యాపితంగా లక్షల కొంది పేద రైతాంగానికి ఏవయితే నివారణ గలిగి వారికి నాయకత్వం వహించగలిగి, వర్గ చైతన్యం కలిగి అభివృద్ధిపొంది ఉక్కులాంటి పటిష్టతం కలిగిన పేద కార్మికులు కావాలి"!!

కర్నూలులో స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల పోటీసంఘసభ వైఫల్యం

విజయవాడ, సెప్టెంబరు 21

కర్నూలులో స్టేట్ బ్యాంక్ నిర్బంధ పోటీ సంఘం ఆధ్వర్యాన నిన్న జరిగినసామూహిక ప్రాంతీయ మహాసభ వైఫల్యం తెలపడమే గాక పోలీసు కావలాతో జరుగుతూండగా వచ్చినందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ నాయకులు నేడు తెలియజేశారు.

గత కొద్ది సంవత్సరాలుగా అఖిలభారత స్టేట్ బ్యాంక్ నిర్బంధ ఫెడరేషన్, బ్యాంకు మేనేజిమెంటు ఆంధ్రప్రదేశ్ యూనియన్‌ను నిర్బంధం చేయాలని తలచు ఉన్నాయి. అందులో భాగంగానే ఫెడరేషన్ ప్రోత్సాహంతో కర్నూలులో పోటీసభ జరిగింది

ఆ సమావేశానికి రాయలసీమ ప్రాంతంలోని ఉద్యోగులందరినీ ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు లేఖలు రాశారు. ఈ నెల 10 వ తేదీన రాయలసీమలోని బ్రాంచీల ప్రతినిధులు సమావేశమై మహాసభకు హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. స్టేట్‌బ్యాంకుసిబ్బందిసమస్యలపై చర్చనాన్ని జయపరుచ తేలాలని, సమావేశంలో పాల్గొనబోయే ముందుగా 'ఆంధ్రప్రదేశ్ యూనియన్, జిందాబాద్' అని నినాదాలు వ్రాయాలని కూడా నిర్ణయించుకున్నారు. ఆ విధంగానే వివిధ ప్రాంతాలనుంచి కర్నూలుకు వచ్చిన ఉద్యోగులు ప్రతినిధులు నిన్న 'రాక్‌ఎహెడ్' హోటల్‌నుంచి సమావేశ స్థలానికి వెళ్ళారు.

అయితే ఆశ్చర్యమేమిటంటే సమావేశం జరిగే ప్రదేశంవద్ద గేట్లను మూసివేసి ఉద్యోగులను సమావేశానికి రానివ్వకుండా చాలా చోట్ల అడ్డు నిలబడ్డారు. గేట్లు ఎదుట, గేట్లు ప్రక్కన పోలీసు అధికారులు, కానిస్టేబుళ్ళు రిజర్వు పోలీసులు నిలబడి ఉద్యోగులను లోపలికి ప్రవేశించనివ్వలేదు. కనీసం నినాదాలివ్వడాన్నికూడా నిరోధించారు. ఉద్యోగులను పోలీసులు బెదిరించడంకూడ జరిగింది.

సమావేశం మొదలు జరిగిన సరిగ్గా మూలను తెలుసుకొన్న కొందరు కార్యకర్తలు జయపరుచ రావడానికి ప్రయత్నించగా వారిని రానుండా అడ్డుకొనడం జరిగింది. సమావేశాన్ని రహస్యంగా జరుపుకున్నారు.

పోటీ మహాసభకు రాయలసీమ బ్రాంచీలకు చెందినవారు 30 మంది మాత్రమే పాల్గొనడం జరిగింది.

సమావేశానికి హాజరు కావివ్వక పోవడం వలన వెనువెంటనే దాదాపు 300 మంది వరకు ఉండడం జరిగింది.

ఈ వ్యవహారంలోనూ జరిగిన అనంతరం రాయలసీమ బ్రాంచీల సభ్యులు సమావేశమై సదానిర్వాహకుల దుర్మార్గాలు, ఫెడరేషన్ నాయకుల దుర్మార్గాలు అసమ్మతి తెలిపారు.

విచ్ఛిన్నకులు, మేనేజిమెంటు అనుకూల శక్తులు వ్యతిరేకంగా కృతనిశ్చయంతో కూడిన పోరాటాన్ని సాగించడానికి నీవు దృఢమైన తీసుకున్నారు.

బ్యాంకు పనివారి ఆందోళన

కావలి, సెప్టెంబరు 22

కావలిలో ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు విలీనరణ మేధకు వని ఉద్యమం ఈ నెల 15 వ తేదీ నుండి అమలు జరుపుతున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు తమ కోర్కెలు తెలుపుతూ విజ్ఞాపనం చేస్తున్నారు. సబ్రిజిస్ట్రేట్ స్టాఫు ప్రమోషన్‌లోగం అవకతవకలను సవరించాలని శ్రీ హనుమంతరావు పైన పరిపాలన కర్యలు విడుపులను చేయాలని కోరుతున్నారు.

కొత్తగూడెంలో

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్, ఆంధ్ర బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ సంయుక్తంగా యిచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ స్టేట్‌బ్యాంకు కొత్తగూడెం బ్రాంచి ఉద్యోగులు ఈ నెల 18వ తేదీ నుండి నిరవధికంగానే రెండు గంటలు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె ఇదే విధంగా ఈ నెలాఖరు వరకు జరుగుతుందని ప్రకటించారు. ఈ సమ్మె వలన బ్యాంకు పని స్తంభించి పోయింది.

అమలాపురం సమితి అధ్యక్షులు ప్రభృతులకు సన్మానం

అమలాపురం, సెప్టెంబరు 22

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం సమితి ప్రాథమికోపాధ్యాయుల సమితి అధ్యక్షులు శ్రీ శివంగి తుక్కుదేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ రాజా, మాజీ అధ్యక్షులు శ్రీ సాహెబ్ నాయకుల సన్మానం జరిగింది ఈ సభకు శ్రీ కందుకూరి రామభద్రరావు అధ్యక్షత వహించారు.

శ్రీ చిక్కం నాగేశ్వరరావు అతిథులను పరిచయం చేస్తూ స్వాగతం చెప్పారు. శ్రీ సుందర శివుడు శ్రీ వై. వెంకటరత్నం, శ్రీ యల్. వెంకట్రాజు సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీ ఎ. వి. స్వామి సభకు ప్రారంభించారు. పదవుకు సన్మానితుల గుణగణాలను వివరించారు.

శ్రీ చిక్కం నాగేశ్వరరావు ప్రసంగిస్తూ సన్మానపత్రంలోని కోర్కెలను ఈ నెలాఖరులోగా పరిష్కరిస్తానని, ఉపాధ్యాయులు తమ సమస్యలను, వ్యక్తిగతంగానూ, సంఘం ద్వారానూ తన దృష్టికి ఎప్పుడు తెచ్చినా పరిశీలించి పరిష్కరించగలనని చెప్పారు.

రాజమండ్రిలో బూతు సాహిత్యం పోలీసులవే స్వాధీనం

రాజమండ్రి సెప్టెంబరు 22

రాజమండ్రి పట్టణ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. వి. రామయ్య తనిఖీచేయించి పట్టణంలోని వివిధ పుస్తకాలషాపులు, కిళ్లీషాపులపై దాడిచేసి వివిధ రకాల బూతు సాహిత్యానికి చెందిన పుస్తకాలు, చిత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

బూతు సాహిత్యం తెప్పించే ఏజంట్లను హెచ్చరించారు.

సుమారు 20 రకాల బూతు సాహిత్యపు మూసనాతికలు, చిత్రాలు నష్టిమెంట్లు ధారాళంగా ఈ పట్టణం వచ్చివడుతున్నాయి.

నర్సాపూర్ కాలేజీ టీచర్ల నిరసన దినం

నర్సాపురం, సెప్టెంబరు 22

డిగ్రీ స్థాయిలో పర్యాయ భాషాధ్యయనం తొలగించినకు నిరసన తెలియజేస్తూ నర్సాపూర్‌లోని వై. ఎన్. కాలేజీ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనదినం పాటించారు.

డిగ్రీ స్థాయిలో భాషాధ్యయనం తొలగించాలనే ప్రతిపాదనకు ఆమోదముతెలుపుతూ తీర్మానించి, తీర్మానం కాపీలను ముఖ్యమంత్రి, విద్యాశాఖామంత్రి, ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌కు పంపారు.

అమలాపురం సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఆఫీసు ప్రారంభం

అమలాపురం, సెప్టెంబరు 22

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయం అమలాపురంలో మున్సిపల్ గ్రంథాలయం ఎదుట ఈ నెల 15 న ప్రారంభం కొనసాగింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కుండ అధ్యక్షత వహించారు. శ్రీ వై. వి. సుబ్బారావు స్వాగతం చెప్పారు. శ్రీ యాతుల దిక్కాం నాగేశ్వరరావు, అంబన రామాజీ గొంతోట దేవేంద్రరావు, దింకా సూర్య నారాయణరాజు తదితరులు ప్రసంగించారు.

50 ఎకరాల భూమి ఆక్రమణ

అచ్చంపేట తాలూకా కొండనాగుల గ్రామంలో

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 22

మహబూబ్‌నగర్ జిల్లా, అచ్చంపేట తాలూకాకు చెందిన కొండనాగులగ్రామంలో ప్రభుత్వ బంజరు 61 ఎకరాల భూమి వి భూమిలేని నిరుపేదలు చెందిన, అందాజీన దాదాపు 25 మంది ఈ నెల 17 వ తేదీ ఆక్రమించారు. ఈ ఆక్రమణ కార్యక్రమానికి జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజింగ్ కమిటీ మెంబరు శ్రీ వి. బాలరాం, అచ్చంపేట పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి ఉంద్రయ్య, శ్రీ జి. కృష్ణయ్య నాయకత్వం వహించారు.

ఈ భూమి ప్రభుత్వానికి చెందినదైనా గ్రామంలో భూస్వామి శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు ఆక్రమించుకొని వున్నాడు.

ఈ నెల 15-16 తేదీలలో ఈ ఆక్రమణదారులు అచ్చంపేట తహసీల్‌దార్‌కు లాపుపి భూములకు పట్టాలు ఇవ్వవలసినదిగా కోరుతూ దరఖాస్తులు పెట్టారు. 18 వ తేదీ నాగర్ కర్నూల్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ అచ్చంపేట క్యాంపులో వుంటే జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జహంగీర్ కలుసుకొని శ్రీ వెంకటేశ్వరరావుకు బంజరు నుండి వేరుపరచి తీసుకువలసిందిగా కోరారు. విచారించి తగు చర్య తీసుకోగలమని ఆర్. డి. వో. చెప్పారు.

ఈ భూమిని విషయంలో జిల్లా అధికారులు తక్షణం దర్యాప్తు తీసుకొని బంజరీలకు, చెంచులకు పట్టాలు యివ్వాల్సినదిగా తాలూకా కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది.

బిల్లు మొత్తం పొదుపు ఉద్యమంలో మహారాష్ట్ర అగ్రతాంబూలం అందుకున్నది.

* * *

మలేషియా నూతన రాజుగా "కాంతం" సుల్తాన్ నియమితులైనారు.

తాఖీలు

నా భర్తను వెంటనే విడుదల చేయండి

మహాశయా!

సామర్లకోటలోని షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నా భర్త శ్రీ గంగాధరంను ఈ నెల 16 వ తేదీన పైపర్ బ్రాంచి పోలీసులు కస్టడీకి తీసుకున్నారు.

ఆయనచేసే ఉద్యోగంవల్ల మూడుబంగారపు వరిపిల్లలు మోటరన్ బ్రెడ్ షాపు పెట్టుకొని బ్రతుకుతున్నాం. ఆయన షాపులో వుండగా 16 వ తేదీన రాత్రి 9 గంటలకు పోలీసులు వచ్చి తీసుకుపోయారు.

వెంటనే నేను కాకినాడ 3 వ టౌన్ పోలీసు స్టేషనుకు పోయి ఆరాగా నా భర్త విషయమై ఎలాంటి సమాధాన మివ్వలేదు. పైగా అవమానంగా మాట్లాడారు.

ఇంతవరకు నా భర్తను ఎక్కడ వుంచినదీ తెలియలేదు. నా భర్తకు ఏ పార్టీతోను, ఎలాటి కార్యకలాపాలతోనూ సంబంధంలేదు.

కనుక ఈ విషయమై వెంటనే విచారణ జరిపి నా భర్తను కస్టడీనుండి విడుదల చేసి నాకు, నా పిల్లలకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
పరిదే సుభద్రమ్మ,
సామర్లకోట.

నా భర్త జాడైనా తెలియజేయకపోవడం అన్యాయం

మహాశయా!

ఈ నెల 16 వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు ముగ్గురు పోలీసులు మా యింటికివచ్చి నిద్రపోతున్న నా భర్త శ్రీ నిలవల్లి వీరభద్రరావునులేపి, పేడుకు మరొకచోట గొడవ జరిగిందని, మర్యాదగా రిపోర్టుమీద సంతకం చేయాలని రమ్మని తీసుకుపోయారు. అప్పటికి కొంతదూరంలోవున్న పోలీసు వ్యాన్‌లో ఎక్కించుకొని తీసుకుపోయారు.

ఈ రోజువరకు నా భర్తజాడ తెలియదు. ఆయనకు ఎలాంటి రాజకీయాలతో సంబంధం లేదు. ఆయన చెక్కుబొడి పొట్టాలు అమ్మి, నన్ను, నా ముగ్గురు చిన్నపిల్లల్ని పోషిస్తున్నాడు.

ఎదో అపార్థంతో నా భర్తను యిలా రహస్యంగా తీసుకుపోయి ఆయన జాడ కూడా తెలియజేయక పోవటం చాలా అన్యాయం. నా భర్తను వెంటనే విడుదల చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇట్లు,
పీంపల్లి నాథ
గోలేపేట, కాకినాడ

లావోస్ సరిహద్దుల్లో అమెరికా విమానాల బాంబు దాడి

వైగాన్, సెప్టెంబరు 20

అమెరికా 0.62 టాంక్ విమానాలన్నిటిని లావోస్‌లో సరిహద్దు దాటుతూ పర పర మార్గాలపై శత్రుదేశ రింపినట్టు పైనిక అధికారులు నేడు తెలిపారు.

గత 24 గంటలలో వియత్నాంలోను, లావోస్‌లోని ఓర్లీ ప్రాంతంలోని 8 మైళ్ళ చుట్టుప్రక్కల ప్రాంతంలోను 640 టన్నుల బాంబులనుమేసి నాశనం చేసినట్టు అమెరికా వర్గానికి ఒకరు తెలియచేశారు.

ఓర్లీ ప్రాంతంలో ఒకే రోజున ఇంత పెద్ద ఎత్తున విధ్వంసక బాంబులను ప్రయోగించడం ఇన్నిటిలోకూడ జరగలేదని పైనిక వర్గాలు అంటున్నాయి.

కానూరులో 50 మంది అరెస్టు

బందరు తాలూకా బందరు ఆక్రమణ సందర్భంగా కానూరు గ్రామంలో 50 మందిని అరెస్టు చేశారు.

అరెస్టు అయిన వారిలో తాలూకా కమ్యూనిస్టుసమితి సభ్యుడు శ్రీ నాగిశెట్టి పున్నయ్య, శ్రీ శేపు పెద్దయ్యయ్య, వి. కాపాకయ్య, శ్రీమతి. గంగరాజు, శ్రీ కె. నాగేశ్వరరావు, శ్రీ నిహెచ్. సత్యంతరులు వున్నారు. బందరు

400 ఎకరాల ఆక్రమణ : చిన్నంపేట అటవీ బంజరులో

చిన్నంపేట, సెప్టెంబరు 22

తిరువూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ ఎ. జగన్నాథాచార్యులు సమితి సభ్యులు శ్రీ మొవ్వ వెంకటేశ్వర రావుల నాయకత్వాన భూమిలేని పేదలు 100 మంది యీ నెల 18 న చిన్నంపేట అడవిబంజరు 400 ఎకరాలను ఆక్రమించారు.

ఈ కార్యక్రమం 24 వ తేదీ వరకు అమలు జరుగుతుంది.

ఏలూరులో భారీ స్థలాల ఆక్రమణ

ఏలూరు రిపబ్లికన్, శనివారపు పేట ప్రక్కన వున్న దెవ్యూ భారీ స్థలాన్ని 40 కుటుంబాలవారు నట్టణ కమ్యూనిస్టు సమితి నాయకత్వాన యీ నెల 16 న ఆక్రమించి యున్నారు.

చిత్తూరులో 7 గురి అరెస్టు

తిరువూరు తాలూకా చిత్తూరు హరిజన వాడ సమీపంలో కృషియులు కెమిశెట్టి కోటయ్య, రామిశెట్టి కృష్ణయ్య, తిరిపిరి పెద నిర్వుమయ్య, తిరిపిరి పెంచయ్య, దాట్ల వెంకటేశ్వర్లు, విశాఖ వదితర 7 గురిని అరెస్టు చేశారు.

అడుగొంను పేట అడవిబంజరు ఆక్రమణకు సిద్ధమవుతున్నారని వీరిని అరెస్టు చేశారు.

గొండలో ఈనెల ఏ పికెటింగ్

తాలూకా కార్యాలయం ఎదుట ఈ నెల 25న ఏకటింగ్‌జరపాలని, తాలూకా కమ్యూనిస్టుసమితి సభ్యులు, పట్టణ సమితి సభ్యుల నాయకత్వాన ఇండ్లస్థలాల ఆక్రమణ జరపాలని తాలూకా కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సమావేశం నిర్ణయించింది.

ఈనెం 16 వ తేదీన శ్రీ యిరుసలపాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మందపాటి నాగిరెడ్డి పాల్గొనారు.

పికెటింగ్‌లో పాల్గొనేందుకు ఒంగోలులో పేసలఉత్సాహం

ఒంగోలు, సెప్టెంబరు 22

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు సమితి పర్వ సభ్య సమావేశం ఈ నెం18న ఒంగోలులో శ్రీ నూదనగుంట వెంకయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ నెం 25న ప్రభుత్వ కార్యాలయాల వద్దజరిగే పికెటింగ్‌లో పాల్గొనేందుకుఅత్యంత ఉత్సాహంతో పల్లెగ్రామాలనుండి 101 మందికిపైగా పేర్లిచ్చారు.

రాష్ట్రంలో జరుగుతున్న తదితర విషయాలపై కృషియకులు మీకనల వెంకటసుబ్బయ్య, నల్లూరి అంజయ్య మాట్లాడారు.

210 ఎకరాల ఆక్రమణ

నూజివీడు తాలూకాలో

50 మంది అటవీ బంజరు సాగుదార్లు నేడు అన్నవరం అటవీ బంజరును ఆక్రమించారు. నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి హెచ్. జగన్నాథరావు, అన్నవరం ఉపసర్పంచ్ శ్రీ దేవిరెడ్డి కోటేశ్వరరావు, అన్నవరం గ్రామ పంచాయితీ సభ్యుడు శ్రీ కొట్టారపు వాగేశ్వరరావులు యీ బంజరు సాగుదార్లకు నాయకత్వం వహించారు.

రెజిస్టుండు హైస్కూలువద్ద పోరవంచకుచెందిన 50 మంది 130 ఎకరాల అటవీ బంజరును ఆక్రమించారు. పోరవంచ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ వామ్శర్తి రామారావు, శ్రీ రామకురి మునయ్యలు వీరికి నాయకత్వం వహించారు.

ఆక్రమణ స్థలాలకి వచ్చిన పోలీసు గార్డులు ఆక్రమణదార్ల పేర్లను నమోదు చేసుకున్నారు.

గుంటూరులో 10 మంది అరెస్టు

గుంటూరు, సెప్టెంబరు 22

నేడిక్కడ కోడిగుడ్ల సత్రం మార్కెట్ ఆక్రమణ సందర్భంగా 10 మంది కమ్యూనిస్టులు, కార్మిక సంఘం కార్యకర్తలను అరెస్టు చేశారు.

శ్రీయుతులు జి. వి కృష్ణారావు (ఖాదీ కార్మికసంఘం కార్యదర్శి), గోగినేని సూర్యనారాయణ, (యునివర్సల్ కెమికల్స్), యం. జె. మోహన్‌రావు (జూట్‌మిల్లు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి) మాలకొండారాయుడు (పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యులు), జీలం కోటయ్య (ఖాదీకార్మికసంఘం నాయకులు), ఉయ్యూరి పిచ్చయ్య, కె. సుబ్బారావు (సంగడిగుంటశాఖ కమిటీ సభ్యులు), షేక్ మౌలాలి, యన్. బలరాం, దేవళ్ళ వీరాస్వామి లను అరెస్టుచేశారు.

